క్లుప్తంగా

ఉమాబాలకు అభినందనలు



ఉమాబాలను కలసి సంఘీభావం తెలుపుతున్న ఉండి నియోజకవర్గ నాయకులు

భీమవరం: వైఎస్సార్‌సీపీ నరసాపురం పార్లమెంట్ ఇన్‌చార్జ్ గూడూరి ఉమాబాలను ఉండి నియోజకవర్గానికి చెందిన పలువురు మర్యాదపూర్వకంగా కలసి సంఘీభావం తెలిపారు. మంగళవారం ఉమాబాల క్యాంపు కార్యాలయం వద్ద రాష్ట్ర వైఎస్సార్‌సీపీ క్రిస్టియన్ మైనారిటీ అధికార ప్రతినిధి,కాళ్ల మండలం కోఆప్షన్ సభ్యుడు గుర్రం జార్జ్ బెన్హర్, ఉండి నియోజకవర్గ క్రిస్టియన్ మైనారిటీ సెల్ అధ్యక్షుడు బి జార్జ్‌రాజు, జిల్లా క్రిస్టియన్ మైనారిటీ సెల్ జనరల్ సెక్రటరీ ఎం రత్నకుమారి, కాళ్ల మండలం క్రిస్టియన్ మైనారిటీ సెల్ అధ్యక్షుడు సుందర్ జకారం, జిల్లా మహిళావింగ్ జాయింట్ సెక్రటరీ ప్రమీల జార్, ఆకివీడు మండల సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షురాలు, ఐ భీమవరం గ్రామ సర్పంచ్ గాలి సామ్రాజ్యం తదితరులు ఉమాబాలను కలసిన వారిలో ఉన్నారు. అలాగే భీమవరం పట్టణం 23వ వార్డులోని చినపేట సచివాలయం ఇన్‌చార్జ్ చిగురుపాటి రాజు, కన్వీనర్లు బాలం శ్రీనివాస్, కూసిరెడ్డి బాలాజీ, గుమ్మడి రాధికా, విజయ్ డేనియల్ తదితరులు ఉమాబాలను కలసి పుష్పగుచ్ఛం అందించి సంఘీభావం తెలిపారు.

ఘనంగా సత్యనారాయణ స్వామి కల్యాణం



సత్యనారాయణ స్వామి కల్యాణం నిర్వహిస్తున్న దృశ్యం

వీరవాసరం: మండలంలోని నౌడూరు జంక్షన్‌లో సత్యనారాయణ స్వామి కల్యాణం మంగళవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్న సమారాధన కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

జీతాలు పెంపుపై సమగ్ర శిక్ష ఉద్యోగుల హర్షం

భీమవరం: పాఠశాల విద్యాశాఖ, రాష్ట్రసమగ్ర శిక్షలో పార్ట్ టైం ఇన్‌స్ట్రక్టర్స్‌తోపాటు వివిధ విభాగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులకు 23 శాతం వేతనాలు పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేయడం ఆనందదాయకమని రాష్ట్ర సమగ్ర శిక్షలో పార్ట్ టైం ఇన్‌స్ట్రక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పండా సుబ్బారావు, జిల్లా అధ్యక్షుడు బి.శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలలో తెలిపారు. ఈమేరకు వివిధ జిల్లాల సమగ్ర శిక్షణ ఏపీసిలకు ఉత్తర్వులందాయన్నారు. గత నెలలో విద్యాశాఖ మంత్రి బొత్సా సత్యనారాయణతో జరిగిన చర్చల్లో భాగంగా వేతన పెంపు జరిగిందన్నారు. మిగిలిన డిమాండ్స్‌లో పార్ట్ టైం అనే పదాన్ని తీసి ఒకేషనల్ టీచర్‌గా మార్చాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ కింద రూ. 10 లక్షలు, రిటైర్మెంట్ వయస్సును 62 ఏళ్లకు పెంచాలని, వేతనంతో కూడిన మెడికల్ లీవు, సాధారణ సెలవులను పెంచాలని తదితర డిమాండ్స్ పరిష్కరిస్తారని ఆశిస్తున్నట్లు సుబ్బారావు, శ్రీనివాస్ ఆశాభావం వ్యక్తం చేశారు.

4 నుంచి జట్లపాలెంలో సువార్త స్వస్తత సభలు

పెంటపాడు: మండలంలో మార్చి నెల 4 నుంచి మూడు రోజులపాటు జట్లపాలెం గ్రామంలో 22వ వార్షిక క్రీస్తు సువార్త స్వస్తత సభలు నిర్వహించనున్నట్లు పడాలకు చెందిన వాక్యజ్యోతి మినిస్ట్రీస్ వ్యవస్థాపకురాలు, ప్రవక్తిని కొమ్మిశెట్టి అమ్మాజీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం సభలకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సభల్లో రంగారెడ్డి జిల్లాకు చెందిన సాయిలన్న, పాస్టర్లు ఘనరాజు, జాజిరాజులు పాల్గొంటారన్నారు. పరిసర గ్రామాల ప్రజలు ఈ సభలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్లు నవీన్‌కుమార్, సత్యకృప తదితరులు పాల్గొన్నారు.

చట్టం దృష్టిలో అందరూ సమానమే

తణుకు టౌన్: దేశంలోని పౌరులందరికీ చట్టాలు అన్నీ సమానమేనని తణుకు ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ఏవీ నాగరాజు చెప్పారు. మంగళవారం అంతర్జాతీయ సామాజిక న్యాయ దినోత్సవం సందర్భంగా తణుకు మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్‌పర్సన్ 4వ అదనపు జిల్లా జడ్జి డీ సత్యవతి ఆదేశాల మేరకు తణుకులోని సాంఘీక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రకారం ప్రజలకు ఎలాంటి భేదం లేదన్నారు. విద్యార్థినులకు చట్టంలోని ప్రాథమిక హక్కుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది కే వెంకటేశ్వర్లు, ఎంఎల్ఎస్సీ సభ్యుడు ముప్పిడి సుబ్బయ్య, పాల్గొన్నారు.

వలంటీర్ల సేవలు అభినందనీయం



కాళ్ల: వలంటీర్లను సన్మానిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ తదితరులు



పాలకోడేరు:కోరుకొల్లులో వలంటీర్లను సన్మానిస్తున్న రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ మంతెన బాబు

పాలకోడేరు: ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధులుగా పనిచేస్తున్న వలంటీర్లు సేవాభావానికి ప్రతీకలని తణుకు నియోజకవర్గ పార్టీ పరిశీలకులు, రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మంతెన యోగీంద్ర కుమార్(బాబు) అన్నారు. మైప, కోరుకొల్లు గ్రామాల్లోని మంగళవారం వలంటీర్లకు వందనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంతెన బాబు మాట్లాడుతూ ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో వాసుబాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మానసపుత్రిక వలంటీరు వ్యవస్థ అని, ఈ వ్యవస్థ నేడు దేశానికే ఆదర్శంగా నిలిచిందని చెప్పారు. ఈ వ్యవస్థను కించపరిచేలా ప్రతిపక్షాలు, పచ్చ మీడియా చేస్తోన్న దుష్ప్రచారానికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు పారదర్శకంగా అందజేస్తూ, ప్రజాభిమానాన్ని పొందుతున్న వలంటీర్లను దొంగలు, దోపిడీదారులు, హంతకులుగా ప్రచారం చేయడం దారుణమన్నారు. కరోనా సమయంలో ప్రాణాలను లెక్కచేయకుండా, కుటుంబాన్ని వదలి ప్రజల ప్రాణాలు కాపాడటానికే ప్రాధాన్యత ఇచ్చిన వలంటీర్ల సేవలను ప్రజలు, ప్రభుత్వం ఎప్పటికీ మరువదని తెలిపారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి వలంటీరు వ్యవస్థ వెన్నెముక లాంటిందని, వీరి సేవలు ప్రభుత్వానికి మంచిపేరు తెచ్చేలా ఉండాలని అన్నారు. జగన్ ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి రావడానికి పార్టీ శ్రేణులతో పాటు వలంటీర్లు కూడా తమ వంతు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో టి అనూహ్య, తహసీల్దార్ కె నాగార్జున, పంచాయతీ కార్యదర్శి శ్యామ్, మైప సర్పంచ్ గొట్టుముక్కల జయంతి తిరుపతి రాజు, ఎంపీటీసీ తంగేళ్ల మంజుల ఆనంద్, నాయకులు, కార్యకర్తలు, వలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.



భీమవరం(ప్రకాశం చౌక్): త్యాగరాజ భవనంలో వలంటీర్లను సత్కరిస్తున్న నాయకులు



వీరవాసరం: వలంటీర్లను సత్కరిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

వలంటీర్ల సేవలు అభినందనీయం

కాళ్ల: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన వలంటీర్ల వ్యవస్థతో ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని, వారి సేవలు అభినందనీయమని ఎంపీపీ పెనుమత్స శిరీష విశ్వనాథరాజు, జెడ్పీటీసీ పళ్ళిగోళ్ల సోమేశ్వరరావు తెలిపారు. కాళ్ల మండలంలో కాళ్ల, పెద అమిరం గ్రామాల్లో మంగళవారం వలంటీర్లకు వందనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన విశ్వనాథరాజు, సోమేశ్వరరావులు మాట్లాడుతూ రాష్ట్రంలో పాదయాత్రలో ప్రజల కష్టాలను నేరుగా చూసిన జగన్‌మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన అనంతరం వలంటీర్ వ్యవస్థను తీసుకొచ్చి ప్రజలకు సేవ చేసే అవకాశం ఇచ్చారని తెలిపారు. పార్టీ సీనియర్ నాయకులు ప్రముఖ పారిశ్రామికవేత్త గాదిరాజు సుబ్బరాజు మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా,వర్గ విభేదాలు లేకుండా అవినీతి లేని పాలన అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఒక్కరేనని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా సర్పంచ్‌ల చాంబర్ అధ్యక్షుడు కొలుకులూరి ధర్మరాజు,కాళ్ల సొసైటీ అధ్యక్షుడు సుంకర భోగేశ్వర రావు, మండల కన్వీనర్ గణేష్న రాంబాబు, పేదా అమీరం గ్రామ సర్పంచ్ డొక్కు సోమేశ్వరరావు, ఉప సర్పంచ్ జవ్వాది కిషోర్, ఎంపీటీసీలు సత్యవతి, చిన్నాపరపు రాంబాబు, గుర్రం బెన్హర్, మీసాల శీను, మన్నే నాగరాజు, వీరమల్లు బోసు, జవ్వాది సత్యనారాయణ, దాట్ల శ్రీనివాసరాజు, పిట్ట కృపావరం, సరాబు ముఖేష్, పెనుమత్స రంగరాజు,వేగేశ్న సూర్యనారాయణ రాజు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు, వలంటీర్లు పాల్గొన్నారు.

వలంటీర్ల సేవలు అమోఘం

భీమవరం (ప్రకాశంచౌక్): ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిల పనిచేస్తూ వలంటీర్లు అందిస్తున్న సేవలు అభినందనీయమని ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు , పార్టీ పట్టణ అధ్యక్షుడు తోట బోగయ్య, పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఏఎస్ రాజు, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కోడి యుగేందర్ అన్నారు. మంగళవారం భీమవరం పట్టణానికి సంబంధించి అవార్డులందుకున్న వలంటీర్లను స్థానిక త్యాగరాజ భవనంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు వలంటీర్లు చేస్తున్న సేవను గుర్తించి వారిని సేవలో మరింత ప్రోత్సహించడానికి కోసం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వారిని ఏటా మూడు రకాల అవార్డులతో సత్కరిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎం శ్యామల, పార్టీ నాయకులు కామన నాగేశ్వరరావు, చిన్నమిల్లి వెంకట రాయుడు, చెల్లబోయిన సూర్య ప్రకాష్, నల్లం రాంబాబు, పాలవెల్లి మంగ, అల్లూరి నాగవల్లి, గంట సుందర్ కుమార్, నందమూరి ఆంజనేయులు, కంది కట్ల ఎడ్వర్డ, మానుకొండ ప్రదీప్ కొట్టుకుటుంబరావు, కందిగట్ల నాగరాజు, బోత్స ధర్మ, ఇంటి సత్యనారాయణ, ములపర్తి స్వామి తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్ల ద్వారా అందుబాటులోకి గ్రామ పరిపాలన

వీరవాసరం: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మానస పుత్రిక వలంటీర్లు సేవే లక్ష్యంగా పని చేస్తే ప్రజల గుండెల్లో నిలిచిపోయారని ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాల దుర్గా నాగమల్లేశ్వరరావు తెలిపారు. వీరవాసరం తులసి కన్వెన్షన్ సెంటర్లో మంగళవారం నిర్వహించిన వలంటీర్లకు వందనం కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సేవాదళ్ రీజనల్ అధ్యక్షుడు చినిమిలి వెంకట్రాయుడు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కడలి ధర్మారావు, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ గొలగాని సత్యనారాయణ ,గెడ్డం భారతి, బొెట్టి లక్ష్మి,పాల లక్ష్మీ కుమారి, వీరవల్లి కనక ఉషారాణి ,బోను జ్యోష్ణ దేవి, నూకల కనకారావు, పోలిశెట్టి సత్యనారాయణ, వీరవల్లి శ్రీనివాసు ,గెడ్డం భాస్కరరావు, మేకల కొండ, ముద్రగడ యేసు రాజు, పాలమూరు బుల్రాజు, నాగరాజు వెంకట గోపాలకృష్ణంరాజు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ కఠారి జయలక్ష్మి

ఆకివీడు: వివిధ గ్రాంటుల ద్వారా మంజూరు అయిన పనులను వేగవంతంగా పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని ఎంపీపీ కఠారి జయలక్ష్మి పిలుపునిచ్చారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన మంగళవారం సమావేశం జరిగింది. సమావేశంలో ఆమె మాట్లాడుతూ వివిధ గ్రామాల్లో గడప గడపకూ మన ప్రభుత్వం, ఆర్ అండ్ బీ, మండల పరిషత్, జెడ్పీ, ఇతర ప్రభుత్వ నిధులు మంజూరుతో పనులు వేగంగా చేపట్టాలన్నారు. పలు గ్రామాల్లో సీసీ రోడ్లు, పైప్‌లైన్లు, డ్రైయిన్ల నిర్మాణాలకు నిధులు మంజూరు అయ్యాయని చెప్పారు. వివిధ శాఖ పనితీరును సమీక్షిస్తూ మండలంలో రబీ సాగు ఆశాజనకంగా ఉందని ఏఓ ప్రియాంక చెప్పారు. రైతులకు అందుబాటులో ఎరువులు ఉన్నాయన్నారు. ఈకేవైసీ జరుగుతుందని రైతులు ఈక్రాప్ నమోదు ప్రక్రియను తప్పనిసరిగా చేయించుకోవాలన్నారు. ఉపాధి హామీ పనులకు పంచాయతీలు తీర్మానాలు చేసి ఇవ్వాలని ఆ శాఖ అధికారిణి తెలిపారు. ఈ ఏడాది మండలంలో 1,29,646 పని దినాలు కల్పించినట్లు చెప్పారు. రూ.3.15 లక్షల వేతనాలు, రూ.1.23 కోట్ల మెటీరియల్‌పనులు, మొత్తం కలిపి రూ. 4.54 కోట్లు వెచ్చించినట్లు వివరించారు. మండలంలో పలు చోట్ల ఆర్ అండ్ బీ పనులు ప్రారంభించామని ఆ శాఖ అధికారి తెలిపారు. మండలంలో రెండు విడతలుగా రేషన్ బియ్యం సరఫరా జరుగుతుందని ఎమ్మార్వో వెంకటేశ్వరి చెప్పారు. విద్యుత్, మంచినీటి సమస్యలపై చర్చించారు. సమావేశంలో ఎంపీడీఓ రామకృష్ణ, ఏఓ శ్రీకర్, సర్పంచ్‌లు ఊసల బేబీ స్నేతు, ఎంఎస్. రామరాజు, నందమూరి ప్రకాశం, నాతిరెడ్డి ఆదిలక్ష్మి, ఎంపీటీసీలు , అధికారులు పాల్గొన్నారు.

శానిటరీ వర్కర్స్‌కు న్యాయ విజ్ఞాన సదస్సు



భీమవరంలో శానిటరీ వర్కర్స్‌కు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహిస్తున్న దృశ్యం

భీమవరం: ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవం సందర్భంగా మంగళవారం భీమవరం పట్టణంలోని బుధవారం మార్కెట్ వార్డు సచివాలయం వద్ద శానిటరీ వర్కర్స్‌కు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా న్యాయవాది సుబ్బారావు మాట్లాడుతూ పేదరికం నిరుద్యోగం వంటి సమస్యలను అధిగమించడానికి ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శాంతి, భద్రత, శ్రేయస్సు కోసం సామాజిక న్యాయం అవసరమని గుర్తించి, పేదరికం, అసమానత, సాంఘిక భోహిష్కరణ మూలకారణాలను పరిష్కరించడానికి ప్రజలు భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో పీఎల్‌వి రంగారావు, చెల్లబోయిన రంగారావు, పీఎల్‌విఎం కమల్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

కలిగొట్ల ఘటనపై కేసు నమోదు

ఉండి: సోమవారం రాత్రి ఓ గుర్తు తెలియని వ్యక్తి మండలంలోని కలిగొట్ల గ్రామంలో కిరాణాషాపు యజమాని అయిన యశోధ కృష్ణయ్య అనే వ్యక్తి ఇంట్లో చొరబడిన ఘటనపై పోలీసులు మంగళవారం కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వ్యాపారం ముగించుకుని ఇంట్లోకి వెళ్లిన కృష్ణయ్యపై అప్పటికే ఇంట్లో ముసుగు వేసుకుని దాగి ఉన్న గుర్తు తెలియని వ్యక్తి వెనుకవైపుగా వచ్చి ముసుగు వేయడంతో కంగారు పడిన కృష్ణయ్య కేకలు వేశాడు. దీంతో చుట్టుప్రక్కల వారు అక్కడికి రావడాన్ని గమనించిన గుర్తు తెలియని వ్యక్తి అక్కడ నుంచి పరారయ్యాడు. ఈ ఘటనపై కృష్ణయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ ఎం లక్ష్మణ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

విద్యా రంగంలో విప్లవాత్మక మార్పు



తుందుర్రు గ్రామంలో విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న దృశ్యం

భీమవరం అర్బన్: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తున్నారని సర్పంచ్ ఆరేటి వెంకట సత్య వీరాస్వామి నాయుడు (పెద్దబ్బు) అన్నారు. భీమవరం మండలంలోని తుందుర్రు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు మంగళవారం ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. గత ప్రభుత్వాలలో సర్కారు పాఠశాలలను అభివృద్ధి చేయకుండా గాలికొదిలాశారన్నారు. నేడు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం వచ్చాక విద్యార్థుల ఉన్నతికై నాణ్యమైన విద్యను అందించడమే కాకుండా జగనన్న గోరు ముద్ద, ఏకరూప దుస్తులు, ఉచిత పాఠ్యపుస్తకాలు, అమ్మ ఒడి ద్వారా రూ. 15 వేలు, నాడు నేడు పథకం పాఠశాలలు అభివృద్ధి ఇలా సుమారు రూ. 70 వేల కోట్ల పైగా ఖర్చు చేశారన్నారు. దీంతో ప్రపంచస్థాయిలో మన ఆంధ్రా విద్యార్థులు పోటీ పడుతున్నారన్నారు. విద్యార్థులు ఉన్నతంగా స్థిర పడితే రాష్ట్ర తలరాతలే మారతాయన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు జడ్డు తాతాలు, ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

భీమవరం అర్బన్: భీమవరం మండలంలోని రాయలం విద్యుత్ ఉపకేంద్ర పరిధిలో 11 కేవీ హైటెన్షన్ విద్యుత్ లైన్లపై చెట్లు, కొమ్మలు తొలగించి వార్షిక మరమ్మతులు నిమిత్తం గ్రామంలో ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పీర్ అహ్మద్‌ఖాన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సకహకరించాలని ఆయన కోరారు.

కోడిపందేల స్థావరంపై దాడి

వీరవాసరం: మండలంలోని వీరవాసరం పోలీస్ స్టేషన్ పరిధిలో మడుగు పోలవరం లంక గ్రామం , ఓదులమ్మ పుంత సమీపంలో కోడిపందేలు ఆడుతున్నారనే సమాచారంతో మంగళవారం భీమవరం రూరల్ సీఐ వై. సత్య కిషోర్, వీరవాసరం ఎస్ఐ పి . రమేష్, సిబ్బంది ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. కోడిపందేలు ఆడుతున్న ఐదుగురిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.1520 ల నగదు, ఏడు ద్విచక్రవాహనాలు, రెండు కోళ్ల పుంజులు, రెండు కోడి కత్తులు, మూడు సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకొని సీజ్ చేసినట్లు తెలిపారు.

వలంటీర్లకు వందనంలో పాల్గొనండి

ఉండి: మండలంలో బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు ఉండి మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించే వలంటీర్ల వందనం కార్యక్రమంలో మండలంలోని వైఎస్సార్‌సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు ఈ కార్యక్రమానికి హాజరు కావాలని వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు పీవీఆర్‌కే ఆంజనేయరాజు తెలిపారు. డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు ఆధ్వర్యంలో నిర్వహించే కలిగొట్ల, పాందువ్వ, ఉప్పులూరు, ఉణుదుర్రు, యండగండి-1, యండగండి-2 ,కోలమూరు, ఉండి-1,ఉండి-2,ఉండి-3, ఉండి-4 వలంటీర్లకు అవార్డులు, అందజేస్తారని తెలిపారు.

ఘనంగా సరస్వతీదేవి ఆలయ వార్షికోత్సవం



జ్ఞానసరస్వతీదేవీ ఆలయ వార్షికోత్సవంలో ప్రత్యేక పూజలు చేస్తున్న దృశ్యం

ఉండి: మండలంలోని రాజులపేట శివాలయంలో జ్ఞాన సరస్వతీదేవీ ఆలయ 8వ వార్షికోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆలయ నిర్మాణ దాతలు గొట్టుముక్కల వెంకట సత్యనారాయణరాజు, నాగమణి కుటుంబికులు దాట్ల వెంకట రామరాజు, ఉష, సాగి సత్యనారాయణరాజు, కాశీ అన్నపూర్ణ దంపతుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవచనం, మండపారాధన, అభిషేకాలు, హోమం వంటి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. కన్నులపండుగలా నిర్వహించిన ఈ పూజా కార్యక్రమాల్లో భక్తులు ఎత్తున పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన విద్యార్థులకు నిర్వాహకులు పెన్నులు పంపిణీ చేశారు. ఎంపీపీ ఇందుకూరి శ్రీహరినారాయణరాజు, సన్నిధిరాజు చలపతిరావు, టీ సాయి, టీ కిరణ్, వై ఫణి,దీప్తి, ధర్మకర్తల సభ్యులు,ఆలయ మేనేజర్ ఫణికిశోర్ తదితరులు పాల్గొన్నారు.

అభిమానం, ఆదరణతోనే సామాజిక న్యాయం

ఆకివీడు: తోటి వారి పట్ల అభిమానం, ఆదరణతోనే సామాజిక న్యాయం లభిస్తుందని, పుచ్చకాయల రాజేశ్వరమ్మ, శేషమ్మ ట్రస్టు చైర్మన్ పుచ్చకాయల బ్రహ్మాజీ చెప్పారు. మండలంలోని పెదకాపవరం జెడ్పీ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ సామాజిక న్యాయ దినోత్సవం సందర్భంగా మంగళవారం విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ చేశారు.ఎంపీపీ కఠారి జయలక్ష్మీ, సర్పంచ్ ఊసల బేబీ స్నేతు, గణపవరం ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పాకలపాటి నిర్మలా కుమారి, అధ్యాపకులు వెంకటరమణ, చైతన్య, ప్రధానోపాధ్యాయులు శ్రీకాళహస్తేశ్వరుడు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్యమే రాష్ట్రానికి మహాభాగ్యం



కోరుకొల్లు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో మాట్లాడుతున్న రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ మంతెన బాబు



బేతపూడిలో జగనన్న ఆరోగ్య సురక్షలో రోగులను పరీక్షిస్తున్న దృశ్యం

పాలకోడేరు: ప్రజల ఆరోగ్యమే రాష్ట్రానికి మహాభాగ్యమని రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్, తణుకు నియోజకవర్గ పార్టీ పరిశీలకులు మంతెన యోగీంద్రకుమార్ (బాబు) అన్నారు. మంగళవారం కోరుకొల్లు సర్దార్ దండు నారాయణరాజు ఉన్నత పాఠశాలలో జగనన్నఆరోగ్య సురక్ష 2 కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో బాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలన్నదే మన ముఖ్యమంత్రి జగనన్న ఉద్దేశ్యమన్నారు. 40 ఏళ్ల దాటిన ప్రతి ఒక్కరు షుగరు బిపి పరీక్షలు చేయించుకోవాలని కోరారు. ఏమైనా ఇబ్బందులు ఉన్నట్లు పరీక్షల్లో నిర్ధారణ అయితే వైద్యులు వైద్యం అందించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. దీర్ఘకాలిక రోగాలు అయితే కార్పొరేట్ ఆస్పత్రిలో ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా చికిత్స అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సౌత్ ఇండియా క్షత్రియ ఫెడరేషన్ వైస్ ప్రెసిడెంట్ ఎస్ సుబ్బరాజు, గ్లోబల్ ఫౌండేషన్ ప్రతినిధులు ఎస్ వెంకటరామరాజు, కలిదిండి నాగ వర్మ, పి సూర్యనారాయణ రాజు, మైప సర్పంచ్ గొట్టుముక్కల జయంతి తిరుపతి రాజు, తంగేళ్ల ఆనంద్, యండగండి పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ బెన్నీ శామ్యూల్, ఎంపీడీఓ అనూహ్య, తహసీల్దార్ కె నాగార్జున, భీమవరం అవినాష్ ఆస్పత్రి వైద్యులు డి రజిత రంగనాయిక, భీమవరం ఏరియా ఆస్పత్రి జనరల్ సర్జన్ వి శ్రీనివాస్, విష్ణు డెంటల్ వైద్యులు డాక్టర్ చైతన్య, ఇన్చార్జి సిహెచ్‌ఓ ఎం రత్నరాజు, ఏఎన్ఎంలు బేబీ సరోజినీ, సీహెచ్ మంజుల, సూపర్‌వైజర్ శ్రీనివాస్, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలి

భీమవరం అర్బన్: కుటుంబంలో ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ద్వారా పేదలకు వైద్యాన్ని చేరువ చేస్తున్నారని జిల్లా వ్యవసాయ సలహా మండలి డైరెక్టర్ కొట్టి కుటుంబరావు అన్నారు. భీమవరం మండలంలోని బేతపూడి గ్రామంలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష ఫేజ్ -2 కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కొట్టి కుటుంబరావు మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్షను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆరోగ్యాంధ్రప్రదేశ్ లక్ష్యంగా వైద్య రంగంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారన్నారు. వైద్యులు దయామణి, ఈశ్వర చంద్ర, కడియం వేంకటేశ్వరరావు, సమతం ఉమామహేశ్వరరావు, బుంగా ప్రహ్లాదుడు, హెల్త్ అసిస్టెంట్స్, సూపర్‌వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.